భూవివాదంలో భావను హతమార్చిన బామ్మర్దులు

మేడ్చల్, నవంబర్ 2, ప్రభాతవార్త : భూ వివాదంలో మాటమాట పెరిగి ఆవేశంతో బావను స్వంత బార్మర్దులే హతమార్చిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం అనుబంధ గ్రామమైన అక్బర్జాపేటలో ఎండీ గౌస్ ఉద్దీన్ (45) లేబర్ కాంట్రాక్టర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి 10 గంటలకు అతని బామ్మర్దులు సద్యద్ లతీఫ్, సయ్యద్ అల్తాఫ్, సయ్యద్ ముబీన్‌లు గౌస్ ఇంటికి వచ్చారు. భూ వివాదంలో మాటా మాటా పెరిగి గొడవకు దిగి గౌస్‌ను బామ్మర్దులు కర్రతో తలపై కర్రతో కొట్టి, కత్తితో దాడి చేసి గాయపర్చారు. గాయాలతో కుప్పకూలి అపస్మారక స్థితిలోకి వెళ్లిన అతనిని స్థానికులు గమనించి సమీపంలో ఉన్న మెడిసిటి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య శబాన బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోదాలు

శంకర్‌పల్లి నవంబరు2, ప్రభాతవార్త : మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సొంత గ్రామమైన శంకర్‌పల్లి మండలంలోని మాసాని గూడ గ్రామంలో గల వ్యవసాయ క్షేత్రంలో ఆదాయ పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎటువంటి నగదు లభించకపోవడంతో అధికారులు తిరిగి వెళ్లిపోయారు.

కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల స్వీకరణ

-ఐదు నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పకడ్బందిగా ఏర్పాట్లు
-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్
-నేటి నుంచి 10వతేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 2, ప్రభాతవార్త
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో శుక్రవారం నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు, దీనికి సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పకడ్బంధీగ ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 10వరకు ప్రతి రోజు (పనిదినాలలో) ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ (ఐదు) అసెంబ్లీ స్థానాలు (జనరల్) ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల సంఘం సూచనలు తప్పకుండ పాటించాలన్నారు. నామినేషన్ల నిబంధనలను, వివరాలను కలెక్టర్ వివరించారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు అవసమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల సంఘం సూచనలు పాటించాల్సి ఉంటుందన్నారు. 3వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుందని, 10వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు. దీనికి సంబంధించి నోటిఫికేషన్ శుక్రవారం వెలువడుతుందని అన్నారు. 3నుంచి 10వరకు నామినేషన్ల స్వీకరణ, 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ, అదే రోజు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా ప్రకటించబడుతుందన్నారు. ఈ నెల 30వ తేదీన పోలింగ్, డిసెంబరు 3న ఓట్ల కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల కమిషన్ కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతిపాదించే వ్యక్తులు లేనట్లైతే వారి నామినేషన్ తిరస్కరించబడుతుందన్నారు. పోటీ చేసే వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో ఓటరుగా ఉండాలని, ప్రతిపాదించే వారు మాత్రం నియోజకవర్గంలో ఓటరు ఓటు హక్కు కల్గి ఉండాలని ఆయన సూచించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి గుర్తింపు పొందిన జాతీయ,ప్రాంతీయ పార్టీకి చెందిన వారైనట్లైతే ఆ అభ్యర్థిని అదే నియోజకవర్గానికి చెందిన ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుందన్నారు. గుర్తింపు పొందనిపార్టీ, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుందన్నారు. ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వేయవచ్చని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి పేరుతో మాత్రమే ఖాతా ఉండాలని, ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతి రూపాయి ఒక ఖాతా అకౌంట్ నుంచే జరగాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ రుసుం 10వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి అన్నారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు అయితే 5వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలన్నారు. నామినేషన్ సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలన్నారు. అందులో అభ్యర్థి ఆస్తులు, అప్పులు, కేసులు వంటి వివరాలు పొందుపర్చాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ సమయంలో రిటర్నింగ్ అధికారి అడిగే ఏ ధ్రువపత్రనైనా సమర్పించలేని పక్షంలో వాటిని అందించేందుకు తుదిగడువు వరకు సమయం ఉంటుందన్నారు. నామినేషన్స్ సమర్పించే సమయంలో ఆర్ఓ కార్యాలయంకు వంద మీటర్ల పరిధిలోపు ఊరేగింపులకు అనుమతి ఉండదన్నారు. వంద మీటర్ల దూరం వరకు మూడు వాహనాలను మాత్రమే అనమతిస్తారని, ఆర్ఓ కార్యాలయంలోపలికి వెళ్లటానికి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని కలెక్టర్ వివరించారు. నామినేషన్ల పరిశీలన సమయంలో అభ్యర్థి, ఎలక్షన్ ఏజెంట్, అభ్యర్థిని ప్రతిపాదించిన వ్యక్తుల్లో ఒకరు,మరొక వ్యక్తి వెళ్లవచ్చన్నారు. న్యాయవాదిని కూడ తీసుకవెళ్లటానికి అనుమతి ఉంటుందని కలెక్టర్ వివరించారు. పార్టీ నుంచి అభ్యర్థిగా నామినేషన్ వేసే బి.ఫారం ఇస్తే పార్టీ అభ్యర్థిగా, బి.ఫారం ఇవ్వకుంటే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి ఉన్నట్లు పరిగణిస్తారన్నారు. అభ్యర్థి సమర్పించే అఫిడవిట్లో ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వంటి నేర చరిత్ర మొత్తాన్ని పేర్కొనాల్సి ఉంటుందన్నారు. నేర చరిత్ర ఉన్న పార్టీల పోటీలోని అభ్యర్థులు ఎన్నికలకు ముందుగ ప్రతికల్లో ప్రకటించాల్సి ఉంటుందన్నారు. స్వతంత్ర అభ్యర్థి అయితే వ్యక్తిగతంగ నేరచరిత్రను ప్రకటించాలన్నారు. ఆ అఫిడవిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో ఉంచటం జరుగుతుందని అన్నారు. అవి సక్రమంగ లేకుంటే న్యాయస్థానంలో సవాలు చేయటానికి అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. నామినేషన్లకు సంబంధించిన ఫారం-26లోని ప్రతి గడిని సరైన సమాదానంతో పూరించాల్సి ఉంటుందని అందులో అడిగిన వివరాలు వర్తించకపోతే నాట్ అప్లికేబుల్ అని తెలుపాలని, అలా కాకుండ ఖాళీగ ఉంచినట్లైతే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం..
-జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

వికారాబాద్,నవంబర్ 02, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తీసుకోవాల్సిన అనుమతులు, ఖర్చుల వివరాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకు సంబంధించి అసెంబ్లీ బరిలో ఉండే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రచారాలకు ఉపయోగించే వాహనాలు, మైకులు, పాటలకు సంబంధించి ఆడియో, వీడియోలలో ఉన్న సమాచారంతోపాటు సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. అనుమతులకు సంబంధించి కావలసిన ధ్రువ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారంలో ఉపయోగించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కుల మతాలకతీతంగా ప్రచారాలు కొనసాగించాలని, ఓటర్లను రెచ్చగొట్టే విధంగా ప్రచారాలు నిర్వహించరాదని కలెక్టర్ సూచించారు. ప్రచారాలు నిర్వహించుకునే పార్టీలు, అభ్యర్థులు రోజువారి ప్రచార వివరాలను అందించి 48 గంటలు ముందుగా రిటర్నింగ్ అధికారి వద్ద అనుమతులు పొందాలని కలెక్టర్ రాజకీయ ప్రతినిధులకు సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ముందుగానే రిటర్నింగ్ అధికారిని సంప్రదిం సమర్పించవలసిన ధ్రువపత్రాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని, ఎన్నికల పరిశీలకులు అభ్యర్థుల ఖర్చుల వివరాలను మూడు దఫాలుగా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వివరించాల్సిన విషయాలు అభ్యర్థుల హ్యాండ్ బుక్‌లో అన్ని వివరాలు ఉన్నాయని, పార్టీలు, అభ్యర్థులు వాటిని అనుసరించాలని కలెక్టర్ సూచించారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

-నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక రాజీనామా
-కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రియాంక,శివశంకర్ గౌడ్ దంపతులు

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో చేరిన ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు

నందిగామ నవంబరు2,ప్రభాతవార్త :
సంచలనాత్మక రాజకీయాలకు పెరేన్నికగన్న నందిగామ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు గురువారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూడిలో చేరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై స్వంతగూడికి చెరినట్లు విశ్వసనీయ సమాచారం ఇన్నాళ్ల చెదోడు వాదోడుగా అభివృద్ధి పనులలో సహకరించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమంగా రవాణా చేస్తున్న 4500 కిలోల బెల్లం స్వాధీనం
-ఇద్దరు నిందితుల అరెస్టు

అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న నిందితుడితో ఘటకేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:
అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ మల్లయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జాతీయ రహదారిపై మేడిపల్లి అపెక్స్ ఆస్పత్రి వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టగా అశోక్ లీలాండ్ వాహనంలో బెల్లంను తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇట్టి బెల్లం రవాణాకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో సారా తయారికి బెల్లం తరలిస్తున్నారని వాహనం (నెంబరు టీఎస్08 యుకె 2288)ను అదుపులోకి తీసుకుని అందులో గల బెల్లం దాదాపు 4 వేల 500కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ బెల్లం రవాణాకు పాల్పడుతున్న మేడిపల్లికి చెందిన వాహన డ్రైవర్ ఎస్‌కె. మంజు, రామ భద్రయ్యలను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల నుండి వాహనంతో పాటు బెల్లం స్వాధీనం చేసుకోగా వీటి విలువ దాదాపు 22 లక్షల రూపాయలుంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ మల్లయ్య తెలిపారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 2, ప్రభాతవార్త :
ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టి.సత్యప్రసాద్ (మేడ్చల్ జిల్లా) ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. గురువారం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల అక్టోబరు 29,30తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభలలో మేడ్చల్ జిల్లాకు చెందిన టి.సత్యప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 2004సంవత్సరంలో విద్యార్థి దశలోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్య కాప్రా మండల సమితి అధ్యక్షులుగా తన ప్రస్థానం ఆరంభమైనట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేయటం జరిగిందన్నారు. యువజన సమాఖ్యలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగ పనిచేశానన్నారు. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడ పోటీ చేసినట్లు తెలిపారు. 2023జూలైలో జరిగిన జిల్లా మహాసభలలో మేడ్చల్ జిల్లాకార్యదర్శిగ ఎన్నికై రాష్ట్ర ఉపాధ్యక్షులుగ అవకాశం రావటం సంతోషంగ ఉందన్నారు. సహకరించిన నాయకులకు ఆయన దన్యవాదాలు తెలిపారు.

సంక్షేమ పథకాలు రావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి : మంత్రి మల్లారెడ్డి

గుండ్లపోచంపల్లిలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, నవంబర్ 2 . ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు రావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని కార్మిక మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విదంగా వివిద సంక్షేమ పథకాలు అందించి ఇంటింటికి లబ్ది చేకూర్చారని అన్నారు. ఇంటింటికి తాగు నీరు, సాగు నీరు, కళ్యాణలక్ష్మీ, ఆసరా పించన్లు, రైతుబందు, దళితబందు, బీసీ బందు, ఉచిత కరంట్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఏ చెరువు చూసిన నీటితో నిండుకుని గలగలలాడుతున్నాయని తెలిపారు. ఏనాడు కపడనివారు నేడు వచ్చి మేము అన్ని చేస్తామని చెప్పి నమ్మించి మోసం చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికలో గెలుపొందిన తర్వాత గ్యాస్‌ను రఊ 400లకు, అర్హతగల మహిళలకు నెలకు మూడు వేలు, రూ. 15 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వైద్యం అందిస్తుందని అన్నారు. పీసీసీ తెచ్చుకుని సీట్లమ్ముతున్న రేవంత్‌రెడ్డి గెలుస్తామని గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గుండ్లపోచంపల్లి ఎంత అభివృద్ధి చెందిందో చూడాలని, తన పుట్టిన గడ్డను అన్ని రకాలుగా అబివృద్ధి చేశానని చెప్పారు. దరిద్రం కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావద్దని, ఆపదలో ఆదుకున్న వారిని గుర్తించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చెడగొట్టడానికి వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని, మరో మారు సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సికట్టుగా ఉండి సీఎం కేసీఆర్ అందించిన పథకాలను ఇంటింటికి తెలియజేసి కారు గుర్తుకు ఓటు వేసే విదంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, దయానంద్ యాదవ్, నర్సింహారెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, జనార్ధన్‌రెడ్డి, పెంటయ్య, వీణ, జైపాల్‌రెడ్డి, సంజీవగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

మహేశ్వరం, నవంబర్ 2(ప్రభాతవార్త):
మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతిహోలికేరి గురువారం పరిశీలించి సందర్శించారు. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండడంతో ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూరణ్‌కుమార్,తహసీల్దార్లు, మహమూద్ అలీ, గోపాల్, డిప్యూటి తహసీల్దార్‌లు, నవత, శేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

ఎన్నికలకు పట్టిష్టమైన భద్రత

-ఎన్నికల నిబంధనలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన : కమిషనర్ డిఎస్ చౌహాన్

మాల్ చౌరస్తాలోని చెక్ పోస్ట్ వద్ద పోలీస్ తనిఖీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న సిపి చౌహాన్

మాడ్గులలో మాట్లడుతూన్న సిపి చౌహాన్.

మాడ్గుల,యాచారం నవంబరు2,ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి గురువారం రాచకోండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాడ్గుల,యాచారం పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నం మరియు మల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెక్ పోస్టుల ఏర్పాట్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో దాదాపు 24 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరినినన చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రచకొండ పరిధిలో జరిపిన తనిఖీల్లో దాదాపు 40 కోట్ల రూపాయల నగదునను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్ధిష్టమైన సూచనలను సిబ్బందికి అందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని ,అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్నామని, మాడ్గుల పరిధిలో 90 మందిపైన గత ఎన్నికల సమయంలో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిని ముందుస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. మాడ్గుల పరిధిలో ఈ ఏడాది జరిగిన ఐదు దొంగతనాలలో 4 కేసులుని ఇప్పటికే పరిష్కరించామని, 85శాతం ఆస్తి రికవరీ చేసినట్లు వెల్లడించారు.

అంతరాష్ట్ర దోంగల ముట అరెస్టు

-పెద్దమొత్తంలో సొత్తు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న పోలిసులు

కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:
వ్యవసాయ పొలాల వద్ద ఉండే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను దొంగలిస్తున్న అంతర్‌రాష్ట్ర దొంగల మూటాను పట్టుకుని కటకటాల వెనక్కు పంపిన పోలీసులు. దొంగల వద్దనుండి పెద్దమొత్తంలో నగదు, ఆభరనాలు, కాపర్‌వైరు తొపాటు, దొంగతనాలకు ఉపయోగించే పనిముట్లను, అపహరించిన స్పెండర్ ప్లస్ మోటర్ సైకిల్ స్వాదీనం చేసుకున్నారు. గురువారం కందుకూరు పోలీస్టేషన్‌లో ఏరాపటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏసిపి శ్రీనివాస్, సిఐ విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ ల కథనం ప్రకారం వివరాలు ఈవిదంగా ఉన్నాయి. రాజస్దాన్ రాష్ట్రం,భరత్‌పూర్ జిల్లా, జీరహెడకమాన్ తాలూక, శామ్‌దిగా గ్రామానికి చెందిన లియాకత్‌షేక్ తండ్రి షాబుద్దీన్ (36), వృత్తి జెసిబి ఆపరేటర్, మరోనిందితుడు హర్యాణరాష్ట్రం, సుహు జిల్లా, పున్హస మండల్,లోహింగ్యాకలాన్ గ్రామానికి చెందిన మహమ్మద్ సువాలే తండ్రి యాసీన్ (26) వృత్తి జెసిబి ఆపరేటర్, హైద్రాబాద్ శివారుప్రాంతంలో నివాసం ఉంటున్నారు. గతంలో వీరు వేరు వేరు దొంగతనాలలో పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చారు. జైలునుండితిరిగివచ్చిన తరువాత వీరు కందుకూరు మండలకేంద్రంలో స్పేండర్ మోటర్‌సైకిల్‌ను దొంగతనం చేసి దానిపైన దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఉమ్మడి రంగారెడ్డి జల్లా పరిదిలోని కందుకూరు, మహేశ్వరం, పహడీషరీఫ్, యాచారం, ఆదిబట్ల, శంషాబాద్, మొయినాబాద్, చేవెళ్ళ, మోమిన్‌పేట, పెద్దేముల్, తుర్కపల్లి, రాజాపేట్, కీసర, తదితర ప్రాంతాలలో మొత్తం 47 ట్రాన్స్‌ఫార్మార్‌లలోని కాపర్‌వైరును దొంగిలించారు. వీరి నిర్వాకం వలన వ్యవసాయ రంగానికి విద్యుత్ శాఖవారి పెద్దమొత్తంలో నష్టం వాటిల్లడంతో బాదితులనుండి పిర్యాదులు అందుకున్న పోలీసులుట్రాన్స్‌ఫార్మర్ దొంగలను పట్టుకుని దొంగతనాలను నియంత్రించాలని మహేశ్వరం డిసిపి చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షనలో మహేశ్వరం ఏసిపి శ్రీనివాస్, సిఐ విష్ణువర్ధన్‌రెడ్డి, పహడీషరీఫ్ డిఎస్ఐ సత్యనారాయణ, బాలాపూర్ డిఎస్ఐమదు, కందుకూరు ఎస్ఐ సైదులు లతో ప్రత్యేక దర్యాప్తు బ్రుందాన్ని ఏర్పాటు చేసి దొగల వేటసాగించగా బుదవారంనవంబర్ 1 వతేదీ కందుకూరు మండల పరిదిలోనే అపహరించిన మోటార్‌సైకిల్‌పైన పులిమామిడి గ్రామ పరిదిలో ఇద్దరుఅనుమానాస్పదంగా ట్రాన్స్‌ఫార్మర్‌లను విప్పడానికి ఉపయోగించే పరికరాలను బ్యాగులో పెట్టుకుని మోటార్‌సైకిల్‌పై తిరుగుతుండత

డెంగ్యూ జ్వరాలతో జాగ్రత్త

చౌడపూర్ నవంబరు2,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మరికల్ గ్రామంలో డెంగ్యూ భారిన పడిన బాధితురాలిని,బాధిత ఇంటి పరిసరాలను ,మరికల్ వైద్య సిబ్బంది సందర్శించారు.వైద్యాధికారిణి విజయలక్ష్మి ఆదేశాలను సారం,డెంగ్యూ నివారణ చర్యలలో భాగంగా జిల్లా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత ఇంటిని సందర్శించి,డెంగ్యూ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు.దోమల నివారణకు ,నీటి నిల్వలో ఉన్న లార్వాలను తొలగించాలని ఇంటిని పరిశుభ్రంగా ఉంచాలని జ్వరం వస్తే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో రా ములు ఎంపిహెచ్ఈఓ. కె.శరభలింగం,లక్ష్మీ,రమణ హెల్త్ అసిస్టెం ట్స్ ,ఇందిర,పరమేశ్వరి గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

మహాసభ కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడంగల్,నవంబర్ 2ప్రభాతవార్త
శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లు పెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు గాను ఈనెల 11న హైద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్,జిల్లా అధికార ప్రతినిధి జి .ప్రకాష్ మాదిగ,జిల్లా ప్రదాన కార్యదర్శి సుభాష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు మల్కన్న మాదిగలు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వారు మాదిగ విశ్వరూప మహా సభ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.సమావేశంలో ఆర్. అంజి మాదిగ మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ లు,ఉప కులాలకు అన్ని రకాలుగా విద్య,ఉద్యోగ, సంక్షే మ,రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు.ఇందుకుగాను ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లు ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో జరుగనున్న మాదిగల విశ్వరూప మహాసభకు కొడంగల్ నియో జకర్గ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మహా సభను విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో సం ఘం నాయకులు అశోక్ మాదిగ,కే.మధు మాదిగ,మహేష్ మా దిగ,దశరత్,వెంకటేష్,మనోహర్,నరేష్ మాదిగ పాల్గొన్నారు.

హెలిక్యాప్టర్ ల్యాండింగ్ కోసం చురుకుగా ఏర్పాట్లు

కొడంగల్‌లో హెలీకా ప్టర్ ల్యాండింగ్ కోసం కొనసాగుతున్న పనులు

కొడంగల్,నవంబర్ 2ప్రభాతవార్త
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే హెలిక్యాప్టర్ ల్యాండింగ్ కోసం చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ క్రమంలో పట్ట ణంలోని మార్కెట్ యార్డు వెనుకాల తాండూర్ రహదారి పక్క నే గల స్థలంలో రోడ్డును చదును చేసే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఎన్నికల ప్రచార నిమిత్తం ప్రతి నిత్యం రేవంత్‌రెడ్డి హెలీక్యాప్టర్‌లో కొడంగల్ నుంచి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి వెళ్ళనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.ఇందుకుగాను గత 5 రోజులుగా జేసీబీ సహాయంతో భూమిని చదును చేస్తున్నారు.

పరిశ్రమలను సందర్శించడం ద్వారా విద్యార్థులకు పరిజ్ఞానం పెంపొందుతుంది

పోచారంలోని ఇన్ఫోసిస్ ఇండస్ట్రీ సందర్శనకు బయలుదేరిన అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:
ఇంజినీరింగ్ విద్యార్థులు స్వయంగా పరిశ్రమలను సందర్శించ డం ద్వారా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఏఐ అధ్యాపకు లు మనోరంజన్ దాస్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ ఎఐ, ఎఐఎంఎల్ సెకండియర్ విద్యార్థులు ఇండస్ట్రీయ ల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా గురువారం పోచారంలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఇన్ఫోసిస్ హెడ్‌తో మాట్లాడి పలు సందేహాలను నివృతి చేసుకు న్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఏఐ విభాగా నికి చెందిన అధ్యాపకులు మనోరంజన్ దాస్, ఎస్. రఘు, ఎస్. సరళ తదితరులు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు. ఇన్ఫో సిస్‌ను సందర్శనకు సహకరించిన హెచ్‌వోడీ. మల్లిఖార్జున్ రెడ్డి, కళాశాల రిజిస్ట్రార్, వైస్ ఛాన్సలర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం

కొండాపూర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో మంత్రి మల్లారెడ్డికి మద్ద తుగా బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, మేడ్చల్ నియోజకవర్గం లో మంత్రి మల్లారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి తిరిగి ఆయనను మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరా రు. కొండాపూర్‌లోని పలు బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ సర్కార్ పథకాలు, మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని వివరి స్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఘ ట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డుకౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వెంకటేశ్వరరావు, నాయకులు మందడి శ్రీనివా స్‌రెడ్డి, బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 2, ప్రభాతవార్త
జిల్లాలోని వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుం చే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిం చిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌత మ్ పేర్కొన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి వయోవృద్ధులు, దివ్యాంగులకు వారి ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకోవటానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధ నల ప్రకారం అనుమతించిందన్నారు. జిల్లా వ్యాప్తంగ వయోవృద్ధులు ఓటర్లు 32,921మంది ఉండగ, ది వ్యాంగులు ఓటర్లు 24,751మంది ఉన్నట్లు తెలిపా రు. ఈ విషయంపై అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. 80ఏళ్లకు పైబడిన వయోవృద్ధులు, సదరం లో 40శాతం కన్నా మించి ఉన్న దివ్యాంగులు ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు అయిన వారు ఫారం-12(డి)లో తమ పూర్తి వివరాలను నమోదు చేసి ఈ నెల 7వ తేదీలోగా ఆయా బూత్ స్థాయి అధికారులకు అందించాలన్నారు. ముందస్తుగా ధరఖాస్తులు చేసుకు న్న వారికి మాత్రమే ఇంటి నుంచి ఓటు హక్కును విని యోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ రెండు రోజులు ముందుగానే పోలింగ్ అధికారులు, వీడియోగ్రాఫర్,పోలీసులతో ఇంటికి వెళ్లటం జరుగు తుందన్నారు.అధికారులు ఓటు వినియోగించుకోవటా నికి కంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుం దని, బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసి బ్యాలెట్ బాక్కులో వేయాల్సి ఉంటుందన్నారు. అర్హత ఉన్న వారు అవకా శాన్ని వినియోగించుకోవాలని ఒక రోజు లేకుంటే మరు సటి రోజున కూడ అధికారులు ఇళ్లకు వస్తారని అన్నా రు. పోలింగ్ కేంద్రాలో జిల్లా వ్యాప్తంగ ర్యాంపులు, వీల్‌చైర్స్, వాకింగ్ స్టిక్స్‌లతో పాటు అటెండర్‌ను కూడ అందుబాటులో పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యం గ ఉంటారన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్,వయోవృద్ధుల వివ రాలను తెలిపారు. మేడ్చల్‌లో దివ్యాంగులు 7,385, వయోవృద్ధులు 5,523మంది ఉన్నారు. మల్కాజ్‌గిరి లో దివ్యాంగులు 3,046మంది, వయోవృద్ధులు 10, 006మంది, కుత్బుల్లాపూర్‌లో దివ్యాంగులు 5,348 మంది, వయోవృద్ధులు 4,934మంది, కూకట్‌పల్లిలో దివ్యాంగులు 5,446మంది, వయోవృద్ధులు 4,938 మంది, ఉప్పల్‌లో దివ్యాంగులు 3,526మంది, వ యోవృద్ధులు 7,518మంది ఉన్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగ మొత్తం దివ్యాంగులు 24,751మంది, వయోవృద్ధులు 32,921మంది ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.

ఆర్మీవారికి మాత్రమే పోస్ట్‌లో పోస్టల్ ద్వారా బ్యాలెట్ పేపర్ ఓటు పంపే సౌకర్యం
-వివిధశాఖల అధికారులు,సిబ్బందికి రెండవ శిక్షణ రోజుననే పోస్టల్ ఓటింగ్ వినియోగం : కలెక్టర్
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ పోస్టల్ ఓటిం గ్‌కు సంబంధించి ఆర్మీ వారు 716మంది ఉన్నట్లు వీరు మాత్రమే పోస్టాఫీస్ ద్వారా ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకుని పంపిస్తారని కలెక్టర్ గౌత మ్ వివరించారు. మిగతా ప్రభుత్వ వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి మాత్రం జిల్లాలో రెం డవ శిక్షణ రోజుననే ఆయా శిక్షణా కేంద్రంల్లోనే పోస్ట ల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి రెండు సార్లు అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లా లో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 2,397పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నా రు. వీటిలో సుమారు 12వేల మంది వరకు అధికా రులు,సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. మిగతా శాఖల వారికి కూడ ఇదే విధానం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగ గతం లో 26,91,167మంది ఓటర్లు ఉండగ, మళ్లీ కొత్తగ ఓటర్ల నమోదు ధరఖాస్తులు నవంబరు 1వ తేదీ వరకు 73,391కొత్త ఓటర్లుగ ధరఖాస్తులు వచ్చినట్లు, పరిశీలన ఉంటుందని 10వ తేదీలోపు పూర్తి చేసి ఫైన ల్ ఓటరు సంఖ్య ఈ నెల 11వ తేదీన తేలటం జరు గుతుందని అన్నారు. ఎపిక్ కార్డులు కూడ ఓటర్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించా రు. ఈ నెల 30వ తేదీన జిల్లాలో పోలింగ్ జరుగు తుందని, డిసెంబరు 3న కౌంటింగ్ 5 నియోజకవ ర్గాలకు ఐదు కౌంటింగ్ కేంద్రాలు సంబంధించి కీసర లోని హోలీమేరీ సెంటర్‌లో ఓట్ల లెక్కింపు జరుగు తుందని కలెక్టర్ వివరించారు.

ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ కాంగ్రెస్‌పార్టీలో చేరిక

-వందలాదిమందితో భారీ ర్యాలీ..ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తో సాధ్యం
- అవినీతి, రాచరిక, నియంత పాలనకు చరమగీతం పలకాలి

మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:
కేసీఆర్ రాచరిక, నియంత పాలనకు చరమగీతం పలకడానికి కాంగ్రెస్‌పార్టీ అధికా రంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యా దవ్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్యశ్రీవాసవీ కళ్యాణమం డపంలో గురువారం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరియాదవ్ తన అనుచరులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులతో కలిసి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మున్సిపల్ అధ్యక్షులు మా మిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి ఎదులాబాద్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, మాధవరెడ్డి వంతెన మీదుగా ఆర్యవైశ్యశ్రీవాసవీ కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి తప్పుడు విధానాలతో తమకు ఇబ్బందులు కల్గజేస్తుండ టంతోనే బీఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. అబ్బుసానితో పాటు మాజీ ఎంపిటిసిలు గడ్డం మహేశ్, జంపాల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజ బోయిన యాదగిరియాదవ్, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకట్‌నారాయణ, మొల్గు రం రాంమోహన్, మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి పి.శశిధరణ్, ఉపాధ్యక్షులు దంతాల వెంకటయ్య, బీఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు వేల్పు ల అనురాధయాదవ్, నాయకులు అబ్బుసాని పొన్నయ్యయాదవ్, శ్యామల ముత్యా లు, గాజుల వీరేందర్‌యాదవ్, అబ్దుల్‌ఖయ్యూమ్, మన్నె సత్తిరెడ్డి, జె.నాగభూ షణం, గోరకంటి రవీందర్, బర్ల సత్యనారాయణ, దంతూరి గోపాల్‌గౌడ్, సోమసా ని వెంకటేశ్, ప్రభాకర్‌రెడ్డి, పిల్లి అశోక్, కె.సత్యనారాయణ, మల్లేశ్‌యాదవ్, జనచైతన్యసేవాసమితి, హనుమాన్‌యూత్. స్వామివివేకానందయూత్, డైమం డ్‌యూత్, జైదుర్గాభవానియూత్‌ల సభ్యులు అంకం రాజేశ్వర్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్, మానుక కుమార్, పి.రమేశ్, డి.సుధాకర్‌గౌడ్, ఎం.శ్రీనివాస్, కె.సుధాకర్, సాయిరాం, అక్బర్, జబ్బార్ తదతరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్ఎఫ్‌సీనగర్, శివారెడ్డిగూడ, కొండాపూర్, మైసమ్మగుట్టకాలనీ, గాంధీనగర్, బాలాజీనగర్, అంబేద్కర్‌నగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీల నుంచి బ్యాండ్‌మేళాలతో అధిక సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలని సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే మంత్రి మల్లారెడ్డికి ఈఎన్నికల్లో ఓటర్లు గట్టిగా గుణ పాఠం చెబుతారని పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో ఆర్ఓబీ పూర్తి కాలేదని, బాలాజీ నగర్ దేవాదాయ స్థలాలలో ఇళ్ల క్రమబద్ధీకరణ చేయలేదని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి తర్వాత పనులు చేయకుండా మల్లారెడ్డి జాప్యం చేశారని విమర్శించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షు లు వేముల మహేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ అధ్యక్షులు ఎం.ముత్యాలుయాదవ్, కౌన్సిలర్లు నస్రీన్‌సుల్తానా, కడుపొల్ల మల్లేశ్, బర్ల శశికళ, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొం తం అంజిరెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి కట్టా జనార్దన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ కార్యదర్శి ఎన్‌వై.భానుప్రకాష్, సహకార సంఘం డైరక్టర్ గోపు బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసిలు సగ్గు అనిత, కందుల కుమార్, మాజీ ఉపసర్పంచ్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కె.శివప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి కార్తీక్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, మామిండ్ల చిత్తారియాదవ్, రహిముద్దిన్, బొక్క జంగారెడ్డి, కొరుబోతు నాగరాజు, మైనారిటీ జిల్లా నాయకులు ఎంఎ.రహమాన్, ఫారూఖ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సాయిచరణ్‌రెడ్డి, నాయకులు నర్సింగ్‌రావు, కందకట్ల మాధవరెడ్డి, సిరాజుద్దిన్, వేముల గోవర్దన్‌గౌడ్, జియపల్లి బద్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడి నుండి నామినేషన్‌లు స్వీకరణ

-ఎన్నికల నబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి
-చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం

చేవెళ్ల, నవంబర్ 2, ప్రభాతవార్త
ఈ నెల 3వ తేది నుండి చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్‌లను సీకరిస్తున్నామని చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. ఈ నెల 10వ తేది సాయంత్రం 3 గంటల వరకు మాత్ర మే నామినేషన్‌లను స్వీకరిస్తామని, తరవాత వచ్చిన నామినేషన్‌లను తీసుకోమన్నారు. నవంబర్ 13న స్క్రూట్నీ, 15న గుర్తుల కేటాయింపు చేయడం జరుగు తుందన్నారు. చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలోని రిటర్నిం గ్ అధికారి చాంబర్‌లో లేదా చేవెళ్ల సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్‌లను అందజేయ లని తెలిపారు. నామినేషన్‌లను సహాయ రిటర్నింగ్ అధికారి బి.క్రిష్ణయ్యకు అందజేయవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నా రు.అభ్యర్థితో సహా ఐదు మందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ ఫారం-2బి అన్ని కాల ములు పూర్తిగా నింపాలని తెలిపారు. రూ.10 నాన్ జ్యూడిషియల్ స్టాంపు పేపర్ పైన నోటరీ అఫీడవిట్ ఫారం-26 అన్ని కాలములను పూర్తి చేయాలన్నా రు.2 స్టాంపు సైజు ఫోటోలు 2 2.5 సెంటి మీట ర్‌లు.డిపాజిట్ పైకం రూపాయలు 5,000 ఎస్సీ,ఎస్టీ కేటగిరి కుల దృవీకణ పత్రంతో సహా సమర్పించా లన్నారు. పోటి చేసే అభ్యర్థి వేరే నియోజకర్గంకు చేందిన ఓటరు ఉన్నట్లయితే సంబందిత ఈ ఆర్వో నుండి ఓటరు దృవీకణ పత్రం సమర్పించాలన్నారు. నామినేషన్ వేసే రోజుకు ఒక రోజు ముందుగా జాతీ యం చేయబడిన బ్యాంకు నందు తెరిచిన బ్యాంకు అక్కౌంట్ వివరములు మొదటిపేజీ జిరాక్స్ కాపీలను సమర్పించాలన్నారు.జాతీయ లేదా రాష్ట్ర గుర్తింపు పోందిన పార్టీ అభ్యర్థి అయితే ఒక ప్రతిపాదిత ఓట రుండాలన్నారు.ప్రతి పాదిత ఓటరు ఖచ్చితంగా నియో జకవర్గంకు చేందిన ఓటరై ఉండాలన్నారు.గుర్తింపు పోందని పార్టీ అభ్యర్థులు స్వతంత్ర్య అభ్యర్థులు ని యోజకవర్గం ఓటర్తుగా నమోదై ఉండాలన్నారు. ఫా రం-26 నందు ఐటం 8 వర్తించు అభ్యర్థి అయితే ప్రభుత్వ బకాలయిలు లేనట్లు సంబందిత అధికారి చేత జారీ చేయబడిన దృవీకణపత్రం తీసుకోవాలన్నా రు. గుర్తింపు పోందిన జాతీయ రాష్ట్ర పార్టీ అభ్యర్థి అయినట్లయితే ఫారం-ఏ మరియు ఫారం-బీలు సమ ర్పించాలని చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు.

నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరణ్‌కుమార్

కందుకూరు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అదికారి సూరణ్‌కుమార్.

మహేశ్వరం, నవంబర్ 2(ప్రభాతవార్త):
నేటి నుండి జరిగే అసెం బ్లీ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు కందు కూరు ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అది కారి సూరణ్ కుమార్ అ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 30న జరిగే ఎ న్నికలకు నేటి నుండి ఈ నెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. నామి నేషన్ల ప్రక్రియ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసా గుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 5లక్షల 38 వేల848 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. స్త్రీలు 2లక్షల74వేల673, పురుషులు 2లక్షల58వేల908 మంది ఉన్నారని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై ప్రత్యేక నిఘాను పెట్టిన్నట్లు ఆయన సూచించారు. ఒక అభ్యర్థి రెండు నియోజకవర్గాలకు మించి నామినే షన్లను చేయరాదని అన్నారు.అంతకు మించి నామినేషన్లను వేసినచో అట్టి అభ్యర్థిత్వాన్ని రద్దుచేస్తామని అన్నారు. ఒక అభ్యర్థి తన పూర్తి వివరాలను 10 లేక 100 రూపాయల బాం డ్ పేపర్లతో ఆయన పూర్తి వివరాలను పొందుపర్చాలని ఆయన సూచించారు. ఈ నెల 14, 15వ నామినేషన్ల విత్‌డ్రాలు ఉంటాయని అన్నారు. ఒక అభ్యర్థి రూ.10వేలకు డిపాజిట్ చే యాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలు చెల్లించాలని తెలిపారు. పాస్‌పోటోల ను కొత్తవి జతపర్చాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు పార్టీ బీ ఫారాంలను ఈ నెల 10 తేదిన లోపల సంబందిత అదికారికి అందజే యాలన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 542 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలిపారు.

వినియోగదారులకు అందుబాటులోకి కొత్త ప్లాట్‌ఫారం

శామిర్‌పేట నవంబర్2,ప్రభాతవార్త : లైటింగ్‌లో అగ్రగామిగా ఉన్న సిగ్నిపై తమ ఫిలిప్స్ డైరెక్ట్ టు కన్స్యూమర్ వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది.ఇది కస్టమర్‌లు లైటిం గ్‌ను అనుభవించే విధానాన్ని విప్లవాత్మకంగా మారుస్తుందని వాగ్దానం చేసే ఒక సంచల నాత్మక కార్యక్రం.వివిధ విభాగాలలో 1000 కంటే ఎక్కువ వినియోగదారు ఉత్పత్తుల యొక్క విస్తృతమైన ఎంపికతో సిగ్నిపై ఇండియా యొక్క కొత్త ప్లాట్‌పారమ్‌ను అందుబా టులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది.

వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం

ఘణాపూర్ ఇందిరానగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:
మేడ్చల్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పంచాయతీ పరిధిలో గురువారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి తిరిగి చేతి గుర్తుకు ఓటు వేసి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఘణాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఫకీర్‌టెక్యా, లింగాపూర్, ఇందిరానగర్ కాలనీల్లో నాయకులు కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌పార్టీ దళిత, గిరిజన సంక్షే మానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ వేము ల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, వార్డుసభ్యులు చిలుగూరి భాస్క ర్, కోఆప్షన్‌సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, బిబ్లాక్ మహిళా కాం గ్రెస్ అధ్యక్షురాలు బర్ల అనిత, మండల అధ్యక్షురాలు పైళ్ల లత తది తరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

-చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్

బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

యాచారం నవంబరు2,ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం యాచారం మండల పరిధిలోని తుమ్మలోగూడ గ్రామం నుండి కాంగ్రెస్ వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు,కార్యకర్తలు,అదే విధంగా ధర్మన్న గూడ గ్రామం నుండి 80మంది వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ,మండల శాఖల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సిఎం కెసిఆర్ పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వస్తున్నారని ఈసారి కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ముమ్మర ప్రచారం

ఉదయ్‌నగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

ఆమనగల్లు, నవంబర్02, ప్రభాతవార్త:
ఆమనగల్లు మండలంలో గురువారం బీజేపీ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆపార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్ళి బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిని గెలిపించాలని కోరారు. శివాలయంకాలనీ, అంగడిబజార్, శాంతినగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని వారు సూచించారు. బీజేపీ అభ్యర్థి ఆచారితోనే కల్వకుర్తి అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, బైకని శ్రీశైలంయాదవ్, నర్సింహ్మ, నాగిళ్ళ లక్ష్మణ్, వడ్డె రాజు, జెజ్జాయిల గిరి, బండమీది మహేశ్, ముక్కెరి వెంకటేశ్, సుక్క హరినాథ్, శ్రీకాంత్‌సింగ్ తదితరులు ఉన్నారు.

కసిరెడ్డి నారాయణ రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కసిరెడ్డి మాధవిరెడ్డి

తలకొండపల్లి నవంబర్2,ప్రభాతవార్త :
కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి విజయం కోసం ఆయన సతీమణి మాధవి రెడ్డి వారి అక్క రామేశ్వరమ్మ కుటుంబ సభ్యులు గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగ్రామం ఖానాపూర్‌లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ...కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికై ఎనలేని కృషి చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి నవంబర్2,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని పుల్‌సింగ్ తండా గ్రామపంచాయతీ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణానికి అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా గురువారం పేద కుటుంబానికి చెందిన మేఘావత్ శంకర్ తండ్రి బిల్యా మోగావత్ రూప్లిలకు సిమెంట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెగావత్ లలిత రాజు,ఉప సర్పంచ్ సీను,వార్డు మెంబర్ మెగావత్ శీను ధాస్య,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్ఎస్ ప్రచారం

మేడ్చల్, నవంబర్ 2, ప్రభాతవార్త : కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ మహేందర్‌రెడ్డి సతీమణి శాలిని, మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి ప్రచారం నిర్వయించారు. ఇంటింటి ప్రచారం నిర్వయించి, కుంకుమ బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరారు.ప్రజల కోసం నిరంతరం పని చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని విదా అభివృద్ధి చేసిన మంత్రి మల్లారెడ్డిని గెలిపించుకుని మరింత అభివృద్ధి చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఆయా వార్డుల్లో చేసిన ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేస్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ నేస్తానికి అశ్రునివాళి

-జనార్ధన్ రెడ్డి మృతిపట్ల కన్నీటి పర్యంతమైన స్నేహితులు

నందిగామ నవంబర్2,ప్రభాతవార్త : నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మృదుస్వభావి,ఎప్పుడూ నవ్వుతూ పలకరించే జనార్ధన్ రెడ్డి(51) ఆకాల మృతి పట్ల పూర్వ విద్యార్థులు, తోటి స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రమాదవశాత్తు గాయాలపాలై ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.నవ్వుతూ పలకరించే జనార్ధన్ రెడ్డి ఇక లేడనే చేదు వార్తను తోటి స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు.హైదరాబాద్ బడంగ్‌పేట్‌లో జరిగిన 1987 పూర్వస్నేహితుడికి కడసారి ఆప్తమిత్రునికి శోకతప్త హృదయంతో కన్నీటి వీడ్కోలు పలికారు.ఆత్మీయ నేస్తం జనార్ధన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.అంత్యక్రియలో పాల్గొన్న వారిలో నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ రెగోండ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జిల్లెల దామోదర్ రెడ్డి,పూర్వ స్నేహితులు బి.కృష్ణ యాదవ్,ఉప్పల శ్రీనివాస్,ఎండి రహీం, యాదిరెడ్డి, ఎం.వెంకటేష్,నందిగామకు చెందిన సుబ్బు,మాధవరెడ్డి,పలువురు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

మహేశ్వరం, నవంబర్ 2(ప్రభాతవార్త) :
నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మహేశ్వరం విద్యుత్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఏఈ చక్రపాణి అన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ ఫిర్యాదులపై సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. విద్యుత్ పై మీకు ఎలాంటి సమస్సలున్నా మీ సూచనలు, సలహాలు తెలియజేయాలని వెల్లడించారు. ఈ అవకాశాన్ని వివి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరగని పోరాటం

-ఉద్యమాల ముద్దుబిడ్డను ఒక్కసారి ఆశీర్వదించండి
-జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

ఇంటింటి ప్రచారంలో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

కడ్తాల్,నవంబరు 02 ప్రభాతవార్త :
కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేస్తున్న తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని పల్లె చేలుకతండా, చరికొండ, ముద్విన్ గ్రామాలలో ఆయా మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అలుపెరగని ప్రజా పోరాటాలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో రెండు సార్లు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆచారికి ఆయన అభిమానులు, మహిళలు మంగళహారతులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. పదవుల కోసం పార్టీలు మారకుండా సిద్ధాంతాలకు కట్టుబడి ఐదుసార్లు ఓటమిపాలైన కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఆరవసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆయనను ఈసారి తప్పకుండా అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు ఆచారిని దీవించారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల శాఖ అధ్యక్షుడు మన్యనాయక్, మాజీ ఎంపిపి వీరయ్య, బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మణ్‌రావు, శంకర్‌నాయక్, మోహన్‌రెడ్డి, రెడ్యానాయక్, సాయిలు, మోహన్‌రెడ్డి, సాయిలు, నరెందర్, భగీరథ, శేఖర్, రాందాస్,అభిలాష్‌రెడ్డి, వెంకటేష్, నర్సారెడ్డి, రవి, మహిళలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాదరణతో అధికార పక్షాలు భయపడుతున్నాయి : చల్లా నర్సింహ్మారెడ్డి

గఫూర్‌నగర్‌లో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాదరణ చూసి ఒర్వలేక పాలకవర్గాలు ఐటి శాఖను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమని ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరు ఆపలేరని డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, జెడ్పిమాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిదిలోని గఫూంనగర్ లో వివిద పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో వచ్చి చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మండల శాఖఅధ్యక్షులు క్రిష్ణానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కుట్రలు కుతంత్రాలతో ఎన్నికలలో గెలవాలని చూసేవారికి ప్రజలు తగిన సమయంలో గుణపాటం చెప్పడం కాయమన్నారు. నిబద్దతతో ఉన్నవారికి ఇలాంటి ఆటంకాలు ఏమి చేయలేవని కాంగ్రెస్ పార్టీకి ఎదురు నిలబడిపోరాడే శక్తియుక్తి ఉన్నదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలునాయకులు ఆందోళన చెందవద్దని ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా అంతిమంగా కాంగ్రెస్ విజయం సాదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేపబాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, జగదీశ్‌బాబు,భూపాల్‌రెడ్డి తో పాటు నాయకలు కార్యకర్తలు పెద్దసంక్యలో పాల్గొన్నారు.

భంగపడ్డ మర్రి,దండెంలు కలిసే వస్తారు

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి
- అందరం కిలిసి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తాం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 2, ప్రభాతవార్త:
ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి బంగపడ్డ మర్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డిలు స్క్రీనింగ్ కమిటీ ముందు హాజరయ్యారని వారిద్దరు కలిసే వస్తారని కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రలోని ఓ ఫంక్షన్ హాల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు, ఇ.పట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి, పాశం లక్ష్మిపతి గౌడ్, ఈసి శేఖర్ గౌడ్, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, జెడ్పిటిసి మహిపాల్, ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో ఎవరైన ఎమ్మెల్యే టికేట్ కొసం దరాఖాస్తు చేసుకొవడానికి స్వేచ్ఛ ఉంటుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి 9మంది దరఖాస్తు చసుకోగ మల్‌రెడ్డి రంగారెడ్డి వైసే మొగ్గు చూపిందన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా ఐకమత్యంతో అభ్యర్థి గెలుపుకు పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.గత ఎన్నికల్లో పలు కారణాలతో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేకుండ పార్టీ నష్టపోయిందన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే నేటికి కనిపిస్తుందని అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఫార్మసిటీలో భూసేకరణ చేయలేదని అనేక భూ అక్రమణలు జరిగాయని ఆరోపించారు.తాడిపర్తి గ్రామంలో ఉన్న 250ఎకరాల భూదాన్ భూమిని అధికార పార్టీ నాయకులు,అధికారులు తమ బినామీ పేర్లతో కాజేశారని సుమారు రూ.70కోట్లకు పైగా అక్రమాలను పాల్పడినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి అనే దరిద్రాన్ని తీసివేసి పాత పద్ధతినే అమలు చేసార్తమన్నారు.ఇబ్రహీంపట్నం అభివృద్ధిలో 30 ఏండ్లు వెనక పడ్డదని యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ఐదు ఎకరాల భూమి కావాలంటే అధికారులు మెదలుకొని , అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడి 50 ఎకరాలు కేటాయించి అందులో 45 ఎకరలు కాజేస్తారని ఆరోపణలు చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సాగర్ హైవేకు ఆనుకోని ఉన్న 67ఎకరాల మీగులు భూమిని అధికార పార్టీ నేతలు రాత్రికి,రాత్రే ఓఆర్సి ద్వార కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ శ్రేణులంత కంకణాభద్ధులై అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మేజార్టితో గెలిపించాలని వారు కోరారు.ఈ సమావేశంలో టిపిసిసి ప్రచార కమిటి కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి, నాయకులు గురునాథ్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, కప్పరి లక్ష్మయ్య, పాండు రంగారెడ్డి, జయమ్మ, మున్సిపల్ చైర్‌పర్సెన్‌లు కప్పరి స్రవంతి, కొత్త ఆర్థికా గౌడ్ తదితరులున్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం...

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలి సమావేశం నేడు మన్నెగూడలోని బిఎంఆర్ శార్త ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినట్లు అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఉదయం 9గంటలకు జరిగే ఈ సమావేశానికి పార్టీ తెలంగాణ ఇంచార్జి మానిక్‌రావు ఠాక్రే పాల్గొనన్నుట్ల తెలిపారు.

బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చేప్పేందుకు సిద్ధంగా ఉన్నారు : మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

అవుశాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:
ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి గుణపాఠం చేప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో గురువారం రోజున గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ మ్యానిమేస్టో ఆరు గ్యారంటీ పథకాలను ప్రచారం చేయాల్సిందిగా కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు మేడబోయిన జంగయ్య ముదిరాజ్, కందకట్ల సందీప్ రెడ్డి, కవాడీ మాధవారెడ్డి, కవాడీ వామన్ రెడ్డి, దొంకెని శంకర్ గౌడ్, గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంటు కాసుల వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పి. నరేశ్, బి. బాస్కర్, కోశాధికారి ఎలుసాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటి దాడులతో సబితాఇంద్రారెడ్డికి సంబంధం లేదు : బిఆర్ఎస్



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:
కాంగ్రెస్ నాయకుల ఇండ్లపైన ఐటి అధికారులు దాడులు చేయడం అందులో మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రమేయం ఉందని ఆపాదిస్తు కాంగ్రేస్ నాయకులు మాట్లాడడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు.ఐటి అధికారులు కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ పరిదిలో పనిచేస్తారని దానితో రాష్ట్ర ప్రభుత్వానికి సంబందం ఉండదన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకుల నిర్వాకం వలన ఐటి దాడులు జరిగి ఉండవచ్చని దాన్ని గమనించకుండా కాంగ్రేస్ నాయకులు సబితాఇంద్రారెడ్డిపైన అసత్య ఆరోపనలు చేయడం విచారకరమని అక్షేపనీయమన్నారు. ఇకనైన వాస్తవాలను గుర్తించి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి లక్ష్మినర్సింహ్మారెడ్డి, మేఘనాద్‌రెడ్డి, మందసాయిలు, విఘ్నేశ్వర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

మహేశ్వరం, నవంబర్ 2(ప్రభాతవార్త) :
నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మహేశ్వరం విద్యుత్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఏఈ చక్రపాణి అన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ ఫిర్యాదులపై సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. విద్యుత్ పై మీకు ఎలాంటి సమస్సలున్నా మీ సూచనలు, సలహాలు తెలియజేయాలని వెల్లడించారు. ఈ అవకాశాన్ని వివి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

ఆరు గ్యారంటీలకు గ్యారంటీ లేదు

ఆకుతోటపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఆమనగల్లు, నవంబర్02, ప్రభాతవార్త:
అధికార దాహంతో కాంగ్రేస్ పార్టీ ప్రజలను వంచించేందుకు కుట్రలు పన్నుతుందని ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రేస్ గ్యారంటీలకు భవిష్యత్తులో గ్యారంటీ లేదని, ప్రజలు ఎట్టి పరిస్థితిలో కాంగ్రేస్, బీజేపీ పార్టీల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని వారు ప్రజలకు సూచించారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు నిట్టనారాయణ, ఎంపీటీసీ నిట్ట మంగమ్మనారాయణ, ఎంపిటీసీ దోనాదుల కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని వారు కొనియాడారు. డిసెంబర్ 3న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమం బర్ల వెంకటయ్య, రంగయ్య, వన్నం విజయ్, వస్పుల సాయిలు, వెంకటాపురం, శివ, కృష్ణ, వెంకటరమణ, యాదయ్య, బాలయ్య, బాలకృష్ణ, రమేశ్, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

సీనియర్ దేశం నేత తుమ్మల దారేటు?

-అన్ని పార్టీల నేతల చూపు బిసి నేతపైనే

నందిగామ నవంబరు2,ప్రభాతవార్త : రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవంతో పాటు టిడిపి అధినేత చంద్రబాబు ఫాలోవర్‌గా గుర్తింపు పొందిన నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన తుమ్మల నర్సింలు యాదవ్ దారి ఎటు వైపని? ఈప్రాంత ప్రజల్లో చర్చనీయాంశమైంది.దేశం సీనియర్ నేతగా,ఉమ్మడి మండలాల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఈ ప్రాంతం వాస్తుల్లో అందరికి సుపరిచితులు ప్రస్తుతం మండలంలో రాజకీయ భవిష్యత్ కార్యచరణపై చర్చ కొనసాగుతుంది.టిడిపిలో సమర్థవంతమైన కార్యకర్తగా పని చేస్తూనే ,బిసిలలో ఆర్థిక,సామాజిక ,రాజకీయ రంగాలలో ఐక్యత రాగంతో పాటు హక్కుల సాధన కోసం శ్రమిస్తునే ఆధ్యాత్మిక చింతనతో పాటు అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి తనవంతు సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ,అంబేద్కర్‌ల ఆలోచన విధానంతో ముందుకు సాగుతున్నారు.రాజకీయాలో మంచి అనుభవమున్న తుమ్మలను అధికార బీఆర్ఎస్,ప్రతిపక్ష పార్టీలు ఆహ్వానిస్తున్నట్లు సమాచారం .తెలంగాణ టిడిపికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆ పార్టీకి రాజీనామ చేసిన సంగతి విధితమే.పైగా చంద్రబాబు తెలంగాణపై ఆసక్తి చూపకపోవడంతో ఆపార్టీ నేతలంతా తటస్తంగా ఉన్నారు.ఎది ఎమైన కష్టపడే మనస్తత్వం,మంచి రాజకీయ పలుకుబడి ఉన్న తుమ్మల నర్సింలు నిర్ణయం ఎటువైపో వెచి చూడాలినసందే మరి.మండలంలో మంచి రాజకీయ అనుభవమునన తుమ్మలకు గాలం వేసే పనిలో అధికార పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు సమాలోచనలో పడ్డారు.

అధికార పార్టీ దౌర్జన్యానికి 30రోజుల్లో చరమగీతం

-అరెస్టులతో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరు
-కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుంగళ్ల హరినాథ్‌రెడ్డి

కొత్తూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :
అరెస్టులతో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు గుంగళ్ల హరినాథ్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండల కేంద్రంలో గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్, ఓబీసీసెల్ అధ్యక్షుడు వడ్డే శేఖర్‌లతో కలిసి హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌కు బైక్ ర్యాలీగా వెళ్లిన కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మరో 30రోజుల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు అడ్డుపడుతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు అధికార పక్షానికి వత్తాసు పలకడం మానుకోవాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆగ్రహానికి గురికావాల్సి వ

ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్

ధారూర్ నవంబర్2,ప్రభాతవార్త :
గురువారం మండల పరిధిలోని మున్నూరు సోమరం,కొండాపూర్ కలాన్,ధర్మాపూర్,నర్సాపూర్,గడ్డమీది గంగారరం, కుక్కింద్దా,అవుసుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ...మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పిస్తే మరింత గ్రామాలకు అభివృద్ధిని చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు,రైతులు మోసపోవద్దని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ ఎన్నికల మ్యానిఫెస్టో ,సంక్షేమ పథకాలు తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ,కార్డు గుర్తుకే ఓటేసి గెలిపించాలని మెతుకు ఆనంద్ ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత,వేణుగోపాల్ రెడ్డి,వైస్ ఎంపిపి విజయ్,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మండల సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శులు రాజు గుప్తా,మండల రైతు బంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య,రైమతుల్ల ఖాన్,హాఫిజ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసి ఆయా గ్రామాల పార్టీ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు,నాయకులు,పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మర్పల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని మండల సీనియర్ నయకులు బట్టు రమేష్ అన్నారు.మండలంలోని సిరిపూరం, గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పార్టీ మేనిఫెస్టో,పాంప్లెంట్లను ఇంటింటికి ఇస్తు, ప్రభుత్వం అయలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పలు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు.

బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

మర్పల్లి నవంబర్2 ప్రభాతవార్త: మర్పల్లి మండలంలోని పంచలింగార్ గ్రామానికి చెందిన దాసరి పోచమ్మ అనారోగ్యంతో బుదవారం నాడు మృతిచెందగా,నర్సాపూర్ పెద్దతాండాకు చెందిన సగిరిబాయి గురువారం నాడు మృతిచెందింది.అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రందాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి వారి అంత్యక్రియలకు ఒకరికి 5000వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు పంపగా,సోసైటి చైర్మెన్ ప్రవీన్‌రెడ్డి, సర్పంచ్ ధరంసింగ్, వెంకట్‌రెడ్డితో కలసి నర్సాపూర్, పంచలింగాల్, గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్క్రమంలో ఉపసర్పంచ్ చంద్రశేకర్,గౌరయ్య, సంగయ్య,అంజయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని

ఓగులాపూర్ గ్రామంలో మాట్లాడుతున్న తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని

కోట్‌పల్లి,నవంబరు 02, ప్రభాతవార్త;
తెలంగాణలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ యాట్రిక్ కోట్టడం అధికారంలోకి రావడం ఖాయమని తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఓగులాపూర్ గ్రామంలో తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆమె మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం గత పది సంవత్సరాలు నుంచి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల వరకు మాత్రమే వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయాడానికి వస్తారని వారి మాటలను నమ్మకుండా కారు గర్తుకు ఓటు వేయాలని అమె పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచు శోభారాణి, ఇందోల్ సర్పంచు రాంచెందర్, ఎంపీటీసీ అంబికా రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, సీనియర్ నాయకులు శివానందం, పతాంగె పాండు,నక్కల బందయ్య, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల అనంద్, మండల ప్రధాన కార్యదర్శి లాలప్ప, కో అప్షన్ మెంబర్ హైమాద్, మండల ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, తూర్పులింగారెడ్డి, డైరెక్టర్లు అనిల్‌దొర, నారాయణ, సమప్ప, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

పరిగిలో బీఆర్ఎస్ ప్రచారం

పరిగి నవంబర్2,ప్రభాతవార్త :
పరిగి మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జోరుగా ప్రచారం చేయడం జరిగింది.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు.ఆ పథకాలే నన్ను గెలిపిస్తాయని అన్నారు.ఈసారి నన్ను గెలిపిస్తే పరిగి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.పరిగిలో కూడా బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని పేర్కొన్నారు.రామ్మోహన్ రెడ్డి నోరు అదుపులో పెటుకుని మాట్లాడాలని తెలియజేశారు.కర్ణాటకలో ఐదు గంటల కరెంటు ఇస్తే మన దగ్గర 24 గంటల కరెంటు వస్తుంది మన దగ్గర ఉన్న సంక్షేమ పథకాలు కర్ణాటక రాష్ట్రంలో ఎందుకు లేవ్వని ప్రశ్నించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

కోట్‌పల్లి,నవంబరు 02, ప్రభాతవార్త;
తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తనను ఈసారి గెలిచి చూపిస్తే వికారాబాద్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు.గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి, నాగసాన్‌పల్లితండా,మద్గుల్‌తాండలో గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గ్రామంలో ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ తీసుకోచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక మోసపూరితమైన పార్టీ అని నిరుద్యోగులు, ఉద్యోగులు, ప్రజలు నమ్మె పరిస్థితి ప్రజలు లేరన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగనే యువకులకు ఉద్యోగలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని అయన ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయుబ్ అన్సారీ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహారెడ్డి మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వికారాబాద్ చిగులపల్లి రమేష్‌కుమార్, వికారాబాద్ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముక్తర్ షరీఫ్,

-ప్రజలంతా కాంగ్రెస్ వైపే మొగ్గు
-కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

నాగసాన్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి,బీసీసెల్ అధ్యక్షులు శ్రీను,ఎన్నారం ఎంపీటీసీ నర్సింహారెడ్డి,యూత్ మండల అధ్యక్షులు అశోక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శశి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు రాములునాయక్, అనంత్‌రాములుగౌడ్, జనార్ధన్‌రెడ్డి,నర్సింహారెడ్డి, బీరోల్ శ్రీనివాస్, రాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అబ్దుల్‌నాభీ,ఖాజా, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి దుర్గంచెర్వు పాండు,శ్రీకాంత్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పట్నం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,నవంబర్ 2ప్రభాతవార్త
బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని రావులపల్లి,కస్తూర్‌పల్లి,ఇందనూర్ తదితర గ్రామాల్లో పర్యటించి గత 5 ఏళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత పాలకులు కొడంగల్ నియోజకవర్గాన్ని పట్టించుకోక పోవడంతో అన్ని రంగాల్లో వెనుబాటుకు గురైందని,తాను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల ప్రోత్సహంతో రూ.2వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు,తాగునీటి సరఫరా అందించినట్లు పేర్కొన్నారు.అంతేగాక సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు.24గంటల ఉచిత విద్యుత్,రైతుబంధు,రైతుభీమా,కళ్యాణలక్ష్మీ,బీసీ బంధు,దళితబంధు పథకాల అమలుతో ప్రతి గడపకు లబ్ది చేకూరిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న 6 గ్యారెంటీలు వట్టి మాటలేనని,పక్కనే అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో అమలు చేయడం చేతగాని కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో ఎలా అమలుచేస్తుందని ప్రశ్నించారు.కాం గ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మకుండా మరో సారి తనకు అవకాశం కల్పిస్తే కొడంగల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథకంలోకి తీసుకువెళ్తానని చెప్పారు.అంతకుముందు రావులపల్లిలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొడంగల్ అభివృద్ధి రేవంత్‌రెడ్డితోనే సాధ్యం : ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్,నవంబర్ 2ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు అన్నారు.గురువారం వారు కొడంగల్, మద్దూర్,బొంరాస్‌పేట్ మండలాల పరిధిలోని చిన్ననందిగామ,చిట్లపల్లి,ఎన్కెపల్లి తదితర గ్రామాల్లో వారు పర్యటించారు.ఈ సందర్భంగా చిన్ననందిగామలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం వారు మాట్లాడుతు గతంలో ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి హాయంలోనే కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని,గత 5 సంవత్సరాలుగా అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిలేదని విమర్శించారు.నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కోస్గీలో పాలిటెక్నిక్ కళాశాల,కొడంగల్,కోస్గీలో ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రులు,కోస్గీలో ఆర్టీసీ బస్‌డిపో కోసం స్వంత భూమిని అందించినట్లు గుర్తు చేశారు. మంత్రి కేటీఆర్ కొడంగల్ దత్తతో కొత్తగా ఈ ప్రాంతానికి ఒరిగింది ఏమిలేదన్నారు.2 ఏళ్ళలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోథల పథకాన్ని పూర్తి చేస్తామని

తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

చెప్పి 5 సంవత్సరాలు గడిచిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలపించాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సిఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దేశమల్ల ఆంజనేయులు

సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దేశమల్ల ఆంజనేయులు

షాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త :
తెలంగాణ ఉద్యమకారుడు, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేశమల్ల ఆంజనేయులు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నగరంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజాసంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య గెలుపుకు కృషి చేస్తామని దేశమల్ల ఆంజనేయులు తెలిపారు

బృంధావన్ స్పిరిట్ లిమిటెడ్ డిస్లరీని పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి

పూడూరు మండలం కంకల్ సమీపంలోని బృంధావన్ స్పిరిట్ లిమిటెడ్ డిస్లరీని పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

పూడూరు,నవంబర్ 2, ప్రభాతవార్త :
సాధారణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని మద్యాన్ని అరికట్టడంలో భాగంగా పూడూరు మండలం కంకల్‌గ్రామ సమీపంలోని బృంధావన్ స్పిరిట్ లిమిటెడ్ డిస్లరీని గురువారం జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆబ్కారీ శాఖ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు.డిస్లరీలో మద్యం ఉత్పత్తి తీరును సరఫరాపైన మేనేజింగ్ డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.డిస్లరీలో వివిధరకాల మద్యాన్ని తయారు చేయడం జరుగుతుందని,మద్యంను పూర్తి స్థాయిలో ప్యాకింగ్ చేసిన తరువాత తెలంగాణ స్టేట్ బేవరేజేస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పంపడం జరుగుతుందని,ఇక్కడ ఎలాంటి రిటేల్ అమ్మకాలు జరుగవని,అవకతవకలు పాల్పడే అవకాశంలేదని జిల్లా కలెక్టర్‌కు ఎండి సుజిత్‌రావు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆబ్కారీశాఖ జిల్లా సూరపింటెండెంట్ నవీన్‌చంద్ర,సిఐ శ్రీనివాస్‌రెడ్డి,ఆబ్కారీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎస్‌యుఐలో చేరిన దీపక్‌రెడ్డి

తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త : తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగం నాయకులు దీపక్‌రెడ్డి కాంగ్రెస్ అనుబంధం ఎన్ఎస్‌యుఐలో చేరారు. గురువారం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాండూరు అసెంబ్లీ అభ్యర్థి మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపక్‌ను ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుఅబ్దుల్ రావూఫ్, పట్లోళ్ల బాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అమీర్ అబ్దుల్లా, అనిల్‌కుమార్ గౌడ్, జగదీష్, రఘుచారీ, సురేష్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐలో చేరిన దీపక్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- తమిళనాడు ఎంపీ విష్ణుప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న తమిళనాడు ఎంపీ విష్ణుప్రసాద్.

తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తమిళనాడు ఎంపీ, తాండూరు కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ విష్ణుప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గురువారం తాండూరులోని ఎస్వీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమిళనాడు ఎంపీ, తాండూరు అబ్జర్వర్ విష్ణుప్రసాద్ ముఖ్య అథితిగా పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని 25రోజుల పాటు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు కష్టపడి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ప్రజలు విసుగెత్తిపోయారని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి అభ్యర్థి మారుతీ కిరణ్ బూనేటిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం : అనిల్

పూడూరు,నవంబర్ 2, ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారుతీకిరణ్ బూనేటిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పూడూరు మండల బిజేపిపార్టీ అద్యక్షుడు జాజుల అనీల్ ధీమావ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సిద్ధించిన నాటినుండి పరిగి ప్రాంతంలో అగ్రవర్ణాలదే రాజ్యంగా కొనసాగుతోందని వివరించారు.ప్రస్తుతం బీజేపి అదిష్టానం బిసి వర్గానికి చెందిన మారుతీ కిరణ్ బూనేటిని పరిగి అసెంబ్లీ నియోజకవర్గంనుండి పోటీకి దించడం గర్వించదగ్గ విషయమన్నారు.పరిగి ప్రాంతంలో గత కొన్నాళ్లుగా ప్రజాసేవకే అంకితమైన మారుతి కిరణ్ బూనేటి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని వివరించారు.

బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఉపసర్పంచ్ గౌసన్ రాజీనామా

కొడంగల్,నవంబర్ 2ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ ఎస ఎం.గౌసన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.ఈ మేరకు ఆయన గురువారం తన రాజీనామా పత్రాన్ని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మైనార్టీలకు ఇచ్చిన హమీలను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విస్మరించడంతోనే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.దౌల్తాబాద్ మండలంలోని కుదురమళ్ళ గ్రామంలో మసీదు నిర్మాణం,బాలంపేట్‌లో స్మశాన వాటిక స్దలం,చిట్లపల్లిలో స్మశాన వాటిక స్దలం,రుద్రారంలో షాదీఖానా నిర్మాణం,ఉడిమేశ్వరంలో మసీదు నిర్మాణం కోసం స్దలం, కొడంగల్‌లో ఆషీర్‌ఖానా కోసం నిధులు తదితర వాటికి సంబంధించి గతంలో ఇచ్చిన హమీలు,నిధులు మంజూరీ చేయకక పోవడంపై తాను అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

సమైఖ్యతా భావానికి నిలువెత్తు నిదర్శనం

-అజ్ఞాన్ పవిత్ర పిలుపుకు రాహుల్ మౌనం

షాద్‌నగర్ విజయ భేరి సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

నందిగామ నవంబర్2,ప్రభాతవార్త : భారతదేశం భిన్నత్వానికి ఏకత్వం అంటే నూటికి నూరుసార్లు ఒప్పుకోవాల్సిందే భారతీయులందరిని ఎకతాటిపైకి తెచ్చేందుకు ఎఐసిసి అగ్రనేత,కాబోయే భావిప్రధాని యంగ్ డైనమిక్ లెజండరీ లీడర్ రాహుల్ గాంధీ అందరికి ఆదర్శం బుధవారం సాయంత్రం కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భాగంగా షాద్‌నగర్ ముఖ్యకూడలి వద్ద ప్రసంగిస్తుండగా మార్గమధ్యలో ఆజ్ఞాన్ (పిలుపు) వినిపించింది.సత్వరమే తన ప్రసంగాన్ని ఆపి ముక్కుపై వేలు చూపిస్తూ మౌనం పాటిస్తూ సబికులకు సంకేతాలిచ్చారు.దీంతో కార్నర్ మీటింగ్‌కు వచ్చిన జన సమూహం రెండు నిమిషాల పాటు నశబ్ధం వహించడం చర్చనీయాంశమైంది.రాహుల్ ప్రసంతం నిలుపుదలో సబ్‌కామాలిక్ ఎక్ అనే భావన సంకేతాన్ని తెలియజేసి హింధు,ముస్లిం ,క్రీస్టియన్ బాయి బాయి అనే సమైఖ్యాతా రాగాన్ని చాటి షాద్‌నగర్ ప్రజల గుండెలో గూడుకట్టుకున్నారన్నారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయమనే సంకేతాలు కలిపించాయి.

ఎమ్మెల్యే సమక్షంలో యువ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన శ్రీకాంత్‌రెడ్డి

పెద్దేముల్,నవంబర్2,ప్రభాతవార్త :
పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు చిట్టెపు శ్రీకాంత్‌రెడ్డి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో తాండూర్‌లోని అయన నివాసంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బిఆర్ఎస్‌పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు.సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మరొక్కసారి గెలిపిస్తాయన్నారు.పార్టీ బలోపేతం కోసం తను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.కారు గుర్తుకు ఓటువేసి తాండూర్ ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి,కందనెల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి,సీనియర్ నాయకులు రుక్మాపూర్,రమేష్,మారేపల్లి వెంకట్‌రెడ్డి, నరేష్‌రెడ్డి,షిబ్లి,నరసింహులు,సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్,నవంబర్2,ప్రభాతవార్త :
ప్రజా సంక్షేమం అభివృద్ధి బిఆర్ఎస్ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని అడికిచర్ల,బైమితాండ, ఊరేనికితాండ, పాషాపూర్,తాట్టేపల్లి,ఓమ్లనామక్‌